చూస్తున్నారు కదా! సమాచారం వింటున్నారు కదా! అవి కేవలం లైట్‌గానే కనిపిస్తాయి అలాగే ముందు ముందు మీ మనసా సేవాధారి ఆత్మలను కూడా ఏదో లైట్ అంటే బిందువు వచ్చింది, విచిత్ర అనుభవం చేయించి వెళ్ళింది అని అనుభవం చేసుకుంటారు. వీరు ఎవరు? ఎక్కడ నుండి వచ్చారు? ఏమి ఇచ్చి వెళ్ళారు? ఈ చర్చ పెరుగుతుంది. ఎలా అయితే ఆకాశ నక్షత్రాలపై అందరి ధ్యాస వెళ్తుందో, అలాగే భూమి యొక్క సితారలను, దివ్యజ్యోతిని నలువైపుల అనుభవం చేసుకుంటారు. మనసా సేవాధారులకు ఇటువంటి శక్తి ఉంటుంది. అర్థమైందా? మహానత చాలా ఉంది కానీ ఈ రోజు ఇంత వరకే వినిపిస్తున్నాను. ఇప్పుడు మనసాసేవను తీవ్రం చేయండి. అప్పుడే 9 లక్షలు తయారౌతారు. ఇప్పుడు గోల్డెన్ జూబ్లీ వరకు ఎంత సంఖ్య తయారయ్యింది? సత్యయుగీ వజ్రతుల్య జూబ్లీకి 9 లక్షలు కావాలి కదా? లేకపోతే విశ్వ మహారాజు ఎవరిపై రాజ్యం చేస్తారు? 9 లక్షల సితారలు అని మహిమ ఉంది కదా! ఆత్మను సితారగా అనుభవం చేసుకున్నారు కనుకనే 9 లక్షల సితారలు అని మహిమ ఉంది అందువలన సితారల యొక్క అనుభవం చేయించండి.మంచిది. నలువైపుల నుండి వచ్చిన పిల్లలందరు మధువన నివాసి అయిన దానికి శుభాకాంక్షలు మరియు కలయిక మేళా యొక్క శుభాకాంక్షలు. ఈ అవినాశి అనుభవం యొక్క శుభాకాంక్షలు సదా వెంట ఉంచుకోండి. అర్థమైందా!

సదా మహావీర్ అయ్యి మనసాశక్తి యొక్క మహానత ద్వారా శ్రేష్ట సేవ చేసేవారికి, సదా శ్రేష్ట భావన మరియు శ్రేష్ట కామన అనే విధి ద్వారా సేవ యొక్క సిద్ధి పొందేవారికి, తమ ఉన్నత స్థితి ద్వారా నలువైపుల ఉన్న ఆత్మలకు శ్రేష్ట ప్రేరణ ఇచ్చే విశ్వ సేవాధారులకు, సదా తమ శుభ భావన ద్వారా ఇతరాత్మలకు భావన యొక్క ఫలం ఇచ్చేవారికి, ఇలా విశ్వ కళ్యాణకారి, పరోపకారి, విశ్వసేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మాయని మరియు ప్రకృతిని జయించినవారే
## స్వరాజ్యాధికారి ..... 30-1-85

మాయ మరియు ప్రకృతిజీత్‌గా చేసేటటువంటి బాబా తన యొక్క స్నేహి, గారాభమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు నలువైపుల ఉన్న రాజ్యాధికారి పిల్లల యొక్క రాజ్య సభను చూస్తున్నారు. ప్రియమైన, స్నేహి, బేహద్ సేవాధారి అనన్య పిల్లలు నలువైపుల ఉన్నారు. ఈవిధమైన పిల్లలు ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారి సభలో ఉన్నారు. బాప్‌దాదా ఆవిధమైన యోగ్య పిల్లలను, సదా యోగి పిల్లలను, చాలా నిర్మాణ భావంతో, ఉన్నత స్వమానతో ఉండే పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. స్వ రాజ్యసభ కల్పమంతటిలో అలౌకికమైనది మరియు అన్ని సభల కంటే అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి విశ్వ రాజ్యానికి పునాది మరియు క్రొత్త విశ్వ నిర్మాతలు. ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి ఆత్మ మెరుస్తూ ఉండే దివ్య తిలకధారులు, సర్వ విశేషతలతో మెరుస్తూ అమూల్యమణులతో అలంకరింపబడిన కిరీటధారులు. సర్వ దివ్యగుణాల మాలను ధారణ చేసి సంపూర్ణ పవిత్రత అనే ప్రకాశ కిరీటంతో శ్రేష్ట స్థితి అనే స్వ సింహాసనంపై ఉపస్థితులై ఉన్నారు.


Created by Universal Document Converter

ఇలా అలంకరించబడి ఉన్న రాజ్యాధికారి సభలో ఉపస్థితులై ఉన్నారు.ఇటువంటి రాజ్యసభ బాప్‌దాదా ఎదురుగా ఉంది. ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి ముందు ఎంత మంది దాస, దాసీలుఉన్నారు? ప్రకృతిని మరియు వికారాలను జయిస్తున్నారు. వికారాలు కూడా ఐదు మరియు ప్రకృతి తత్వాలు కూడా ఐదు. ప్రకృతి కూడా దాసిగా అయిపోయింది కదా? శత్రువులు సేవాధారీలుగా అయిపోయాయి. ఇలా ఆత్మిక నషాలో ఉండేవారు వికారాలను కూడా పరివర్తన చేసుకుంటున్నారు. కామ వికారాన్ని శుభకామన మరియు శ్రేష్టకామన అనే స్వరూపంలోకి మార్చుకుని సేవలో ఉపయోగించుకుంటున్నారు. ఇలా శత్రువులను కూడా సేవాధారులుగా చేసుకునేవారు ప్రకృతి యొక్క ఏ తత్వానికి వశీభూతం అవ్వరు కానీ ప్రతి తత్వాన్ని తమోగుణి నుండి సత్వప్రధానంలోకి మారుస్తారు. కలియుగంలో ఈ తత్వాలు దు:ఖం మరియు మోసం చేస్తాయి. సంగమయుగంలో పరివర్తన అయిపోతాయి. రూపాన్ని మార్చుకుంటాయి. సత్యయుగంలో ఈ పంచతత్వాలు దేవతలకు సుఖసాధనంగా అవుతాయి. ఈ సూర్యుడు మీకు భోజనం తయారుచేస్తాడు అంటే బండారీ తయారైపోయింది కదా? ఈ గాలి మీకు స్వతహాగా విసనకర్రగా అవుతుంది. మీ మనోరంజన సాధనంగా అవుతుంది. గాలి వేస్తుంది దానితో వృక్షాలు కదులుతాయి మరియు ఆ కొమ్మలు కదలిక ద్వారా రకరకాలైన పాటలు స్వతహాగానే వినిపిస్తాయి అంటే మనోరంజన సాధనం అయ్యింది కదా! ఈ ఆకాశం మీ కొరకు రాజమార్గంగాఅయిపోతుంది. విమానాలు ఎక్కడ నడిపిస్తారు? ఈ ఆకాశమే మీకు మార్గంగా అయిపోతుంది. ఇంత పెద్ద హైవే ఎక్కడైనా ఉంటుందా? విదేశంలో ఉందా? ఎన్ని మైళ్ళతో హైవే తయారుచేసినా కానీ ఆకాశమార్గం కంటే చిన్నదే కదా? ఇంత పెద్ద మార్గం ఏదైనా ఉందా? అమెరికాలో ఉందా? మరియు ప్రమాదం జరగనటువంటి మార్గం ఎక్కడైనా ఉంటుందా? సత్యయుగంలో ఐదు సంవత్సరాల పిల్లలు విమానాలు నడిపించినా పడిపోరు. అర్ధమైందా! అక్కడి నీరు సుగంధద్రవ్యాలతో, పర్వతాలపై నుండి వస్తుంది కనుక ఇక్కడి నీటి కంటే పవిత్రంగా ఉంటుంది అలాగే సుగంధ ద్రవ్యాలతో ఉన్న కారణంగా నీరు సువాసనగా కూడా ఉంటుంది. ఎలా అయితే ఇక్కడ పాలు శక్తినిస్తాయో అలాగే అక్కడ నీరే శక్తిశాలిగా, స్వచ్ఛంగా ఉంటుంది. అందువలనే స్వర్గంలో పాలనదులు ప్రవహిస్తాయి అని అంటారు. అందరు ఇప్పుడే సంతోషపడిపోతున్నారు కదా! అలాగే ఈ భూమి ఎలాంటి శ్రేష్ట ఫలాన్ని ఇస్తుందంటే మీరు ఏవిధమైన రుచి కావాలనుకుంటే ఆ రుచితో నిండిన ఫలం మీ ముందు హాజరైపోతుంది. అక్కడ ఉప్పు, పంచదార ఉండవు. ఇప్పుడు మీరు పులుపు కోసం టమోటా వాడుతున్నారు కదా! అక్కడైతే అన్నీ తయారైపోయి ఉంటాయి. అక్కడ మీకు ఏ రుచి కావాలంటే ఆ రుచితో నిండిన ఫలం ఉంటుంది. రసం వేయగానే ఆ రుచి వచ్చేస్తుంది.కేవలం నిమిత్తమాత్రంగా కొద్దిగా చేయి వేయవలసి ఉంటుంది అంతే. అలాగే భూమి 1. శ్రేష్ట ఫలంగా శ్రేష్ట అన్నాన్ని ఇచ్చే సేవ చేస్తుంది. 2. స్వతహాగానే సుందర దృశ్యాలు కనిపిస్తాయి. పర్వతాలు కూడా ఉంటాయి. సాధారణమైన పర్వతాలు కాదు, స్వతహాగా అందంతో నిండిన రకరకాల పర్వతాలు ఉంటాయి. కొన్ని పక్షుల రూపంలో, కొన్ని పుష్పాల రూపంలో ఉంటాయి. ఇలా స్వతహా అందం ఉంటుంది. ఇలా పంచతత్వాలు కూడా సేవాధారులుగా అయిపోతాయి కానీ ఎవరికి సేవాధారిగా అవుతాయి? స్వరాజ్యాధికారి ఆత్మలకు సేవాధారి అవుతాయి కనుక పంచ వికారాలు ఇప్పుడు శత్రువుల నుండి సేవాధారి అయ్యాయా? అని స్వయాన్ని చూసుకోండి. అప్పుడే స్వరాజ్యాధికారి అని అంటారు.


Created by Universal Document Converter

క్రోధాగ్ని యోగాగ్నిగా మారిపోతుంది. అలాగే లోభ వికారం, లోభం అంటే కోరిక. హద్దు యొక్క కోరికకు బదులు నేను సదా ప్రతి సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా నిస్వార్థ బేహద్ సేవాధారి అవ్వాలి అనే శుభకోరిక వస్తుంది. నేను బాబా సమానంగా అవ్వాలి ఈ శుభకోరిక పెట్టుకోవటం అంటే లోభం యొక్క రూపాన్ని పరివర్తన చేసుకున్నట్లు. వికారాలను శత్రువులకు బదులుగా సేవా కార్యంలో ఉపయోగించుకోండి. అలాగే అందరికీ మోహం కూడా చాలా ఉంటుంది కదా? బాప్‌దాదాపై కూడా మోహం ఉంది కదా? ఒక్క సెకను కూడా దూరంగా ఉండలేకపోతున్నారు. ఇది కూడా మోహం అయ్యింది కదా! కానీ ఈ మోహం సేవ చేయిస్తుంది. ఎవరు మీ నయనాలలో చూసినా మీ నయనాలలో నిండి ఉన్న బాబాను చూస్తారు. నోటితో ఏది మాట్లాడినా బాబా యొక్క అమూల్యమాటలు వింటారు. అంటే మోహ వికారాన్ని కూడా సేవలో ఉపయోగించారు కదా!మారిపోయింది కదా! అలాగే అహంకారం, దేహాభిమాని నుండి ఆత్మాభిమాని అవుతున్నారు. నేను ఆత్మను, విశేషాత్మగా అయ్యాను, ఇది శుద్ధ అహంకారం. పదమాపద భాగ్యశాలి ఆత్మగా అయ్యాను. నిశ్చింత చక్రవర్తిగా అయ్యాను అనే ఈ శుద్ధ అహంకారం అంటే ఈశ్వరీయ నషా సేవకి నిమిత్తంగా అవుతుంది. ఇలా పంచవికారాలు పరివర్తన అయ్యి సేవాసాధనంగా అయ్యాయంటే శత్రువుల నుండి సేవాధారులు అయ్యాయి కదా! కనుక ప్రకృతిజీత్‌గా, మాయాజీత్‌గా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. మొదట దాస,దాసీలు తయారయినప్పుడే రాజుగా అవుతారు.దాసీలకు ఆధీనం అయ్యేవారు రాజ్యాధికారిగా ఎలా అవుతారు?

ఈరోజు భారతవాసీయుల మేళా ప్రోగ్రామ్ ప్రకారం చివరి రోజు. మేళా యొక్క అంతిమ రోజు. ఈరోజుకి గొప్పతనం ఉంటుంది.స్థూల మేళాలలో కూడా అంతిమ రోజున తమలో ఉన్న పాపాన్ని భస్మం చేసుకుని సమాప్తి చేసుకుని వెళ్తారు కనుక మీరు ఈ అంతిమ రోజున సదాకాలికంగా పంచ వికారాలను సమాప్తి చేసుకునే సంకల్పం చేయాలి.అందరు పరివర్తన చేసుకునే ధృడసంకల్పం చేసారా? వదలటం కాదు పరివర్తన అవ్వాలి. శత్రువులు మీ సేవాధారులుగా అయిపోతే శత్రువులు ఇష్టమనిపిస్తారా లేక సేవాధారులు ఇష్టమనిపిస్తారా? ఈరోజు పరిశీలించుకోండి మరియు పరివర్తన చేసుకోండి అప్పుడే కలయిక మేళాకు గొప్పతనం ఉంటుంది. ఏమి చేయాలో అర్ధమైందా? నాలుగు మంచిగా ఉన్నాయి ఒకటి లోపంగా ఉన్నా పర్వాలేదు అని అనుకోకండి. కానీ ఆ ఒకటి మిగిలిన నాల్గింటిని తిరిగి తీసుకువస్తుంది వీటికి కూడా పరస్పరం ఐక్యత ఉంటుంది అందువలనే రావణునికి పది తలలు ప్రక్క ప్రక్కనే చూపించారు కలిసే చూపించారు.దశరా జరుపుకుని వెళ్ళాలి. ప్రకృతిజీత్ మరియు వికారాల జీత్ 10 అయ్యాయి కదా! కనుక విజయీ దశమి జరుపుకుని వెళ్ళాలి. సమాప్తి చేసేసి, అంతించేసి బూడిద కూడా వెంట తీసుకువెళ్ళకూడదు.బూడిద తీసుకువెళ్ళినా మరలా వచ్చేస్తాయి. భూతాలుగా అయ్యి వస్తాయి కనుక దానిని కూడా జ్ఞానసాగరంలో కలిపేసి వెళ్ళాలి. మంచిది.

ఈ విధంగా సదా స్వరాజ్యాధికారి పిల్లలకు, అలౌకిక తిలకధారులకు, కిరీటధారులకు, ప్రకృతిని దాసీగా చేసుకునేవారికి, పంచ శత్రువులను సేవాధారిగా చేసుకునేవారికి, సదా నిశ్చింత చక్రవర్తి యొక్క ఆత్మిక నషాలో ఉండేవారికి, బాబా సమానంగా సదా విజయీగా ఉండే పిల్లలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter